# హరహర మహాదేవ



**శ్రీకాళహస్తి-నవభూమి** :'హరహర మహాదేవ.. శంభశంకర' అంటూ జిల్లాలోని ఈశ్వరాలయాలు బుధవారం శివనామ స్మరణతో మార్మోగాయి. మహాశివరాత్రి సందర్భంగా వేకువజాము నుంచే భక్తులు ఆలయాలకు రావడంతో రద్దీగా కనిపించాయి. దక్షిణ కైలాసంగా పేర్కొనే శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు పోటెత్తారు. స్వర్ణముఖి నదిలో స్నానాలు.. పితృదేవతలకు తర్పణం వదిలేవారు.. శంఖం పూరించే జంగమ దేవరలు.. స్వామి దర్శనానికి వచ్చిన జనంతో పురవీధులు రద్దీగా మారాయి. మహాశివరాత్రి సందర్భంగా వాయులింగేశ్వరుడు నిజమూర్తి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతిరోజు నాలుగు కాలాల అభిషేకాలు జరిగితే.. శివరాత్రి నాడు మాత్రం (బుధవారం ఉదయం నుంచి గురువారం వేకువన లింగోద్భవం వరకు) 11 కాలాభిషేకాలు నిర్వహించారు. ఇక, బుధవారం వేకువజామున 2 గంటలకు అర్చకులు స్వామి, అమ్మవార్లను మేల్కొలిపారు. పూజల అనంతరం 3 గంటల నుంచి భక్తులను దర్శనానికి అనుమతించారు. రుద్రాభిషేకంతో పాటు పచ్చకర్పూరాభిషేకం, పంచామృతాభిషేకం ఒకదాని వెంట ఒకటి స్వామివారికి నిర్వహించారు. వీటితో స్వామివారు నిత్యాభిషేక మూర్తిగా దర్శనభాగ్యం కల్పించారు. జ్ఞానప్రసూనాంబిక దేవికీ అభిషేకాలు నిర్వహించారు. వేకువజామున 4 గంటల నుంచే భక్తులు దర్శనం కోసం బారులు తీరారు. ఆలయం లోపల భక్తులకు మహాలఘు దర్శన విధానం అమలు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయలింగం నుంచి ఆలయం పైకి వెళ్లి భక్తకన్నప్ప కొండమెట్ల మార్గం వద్దకు చేరుకునేలా ప్రత్యేక మార్గం ఏర్పాటు చేసి మహాద్వారం వైపు రాకుండా చర్యలు తీసుకున్నారు. దీంతో తోపులాటకు తావులేకుండా పోయింది. క్యూలైన్లలో భక్తులకు తాగునీరు, పాలు, బిస్కెట్లు అందజేశారు. సుమారు లక్షన్నర మంది భక్తులు వచ్చినట్లు ఆలయాధికారుల అంచనా. మహాప్రసాదంగా వాయనం ఈసారి భక్తులకు ఉచిత లడ్డూ ప్రసాదం పంపిణీ చేశారు. మహిళలకు రవికతో పాటు పసుపు, కుంకుమ, గాజులను కలిపి వాయనంగా అందించారు. క్యూలైన్లలో భక్తులకు వాటర్‌బాటిళ్లు, బిస్కెట్లు అందజేశారు. ఇంద్ర విమానంపై శివయ్యబుధవారం ఉదయం ఇంద్ర విమానంపై స్వామి, చప్పరంపై జ్ఞానప్రసూనాంబ దేవి అధిరోహించారు. మూషికవాహనంపై వినాయకుడు, శ్రీవల్లీ, దేవసేన సమేత కుమారస్వామి, చండికేశ్వరుడు, భక్తకన్నప్ప చప్పరాలపై ఊరేగింపులో ముందు సాగారు. ఊరేగింపు ముందు కళారూప ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, ఆలయ ఈవో బాపిరెడి, ఉభయదారులు పాల్గొన్నారు. రాత్రి నందిసేవభక్తకోటిని అనుగ్రహించేందుకు బుధవారం రాత్రి నందివాహనంపై స్వామివారు, సింహవానంపై అమ్మవారు ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ఊరేగింపును తిలకించేందుకు.. జాగరణచేసి మొక్కులు తీర్చుకునేందుకు వచ్చిన భక్తులతో శ్రీకాళహస్తీ శ్వరాలయం, మాడ వీధులు కిక్కిరిసిపోయాయి. పటిష్ఠ బందోబస్తు మహాశివరాత్రికి పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. కమాండ్ కంట్రోల్ నుంచి ఎస్పీ హర్షవర్ధనరాజు క్యూలైన్లను, క్రౌడ్ కంట్రోల్‌ను పర్యవేక్షించారు. అధికారులకు తగు సూచనలు చేశారు. క్యూలైన్ల వద్ద తోపులాటలు జరగకుండా చర్యలు చేపట్టారు. శ్రీకాళహస్తి పరిసరప్రాంతలలో 398 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పురవీధులలో డ్రోన్ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ చేశారు. ట్రైనీ ఎస్పీ బి.హేమంత్, అదనపు ఎస్పీలు కె.రవిమనోహరాచారి, ఐ.రామకృష్ణ, డీఎస్పీలు నరసింహ మూర్తి (శ్రీకాళహస్తి), రామకృష్ణచారి (తిరుపతి ట్రాఫిక్) చెంచుబాబు (నాయుడుపేట), విజయ్‌శేఖర్ (తిరుమల), సీఐలు, ఎస్ఐలు, సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. సాయంత్రం నుంచి ట్రాఫిక్ చిక్కులు శ్రీకాళహస్తిలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ట్రాఫిక్ అదుపులోనే కొనసాగింది. సాయంత్రం ఆరు గంటల తర్వాత పట్టణవాసులు ద్విచక్ర వాహనాలు, కార్లతో అధిక సంఖ్యలో రోడ్లపైకి వచ్చారు. దీంతో మాడవీధుల్లో ట్రాఫిక్ సమస్య ఎదురైంది. పెళ్లి మండపం, సూపర్ బజార్ కూడలి, రాజగోపురం, బిక్షాల గాలిగోపురం, బేరివారి మండపం, జయరామరావు వీధిలో వాహనాల రాకపోకలు స్తంభించాయి. కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి ట్రాఫిక్ సమస్యను గుర్తించిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు పోలీసు అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేశారు.



**ప్రశాంత వాతావరణంలో గ్రాడ్యుయేషన్ శాసనమండలి ఎన్నికలు**


నవభూమి
జిల్లా అనుబంధం
28 ఫిబ్రవరి,2025 శుక్రవారం | పేజీలు:6
www.epaper.navabhoomi.in


# సీఎం పర్యటన షెడ్యూల్ ఖరారు



**నెల్లూరు-నవభూమి** :మార్చి ఒకటవ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు గంగాధరనెల్లూరు పర్యటన షెడ్యూల్ ఖరారైంది. మరోవైపు సీఎం పర్యటన కోసం వివిధ శాఖల అధికారులు రెండురోజులుగా గంగాధరనెల్లూరు దళితవాడలో ప్రజావేదిక, స్టాళ్ల ఏర్పాటు పనుల్లో బిజీగా వున్నారు. రామానాయుడుపల్లె వద్ద హెలిపాడ్ పనులను బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం.థామస్, కలెక్టర్ సుమిత్‌కుమార్ పరిశీలించారు. గంగాధరనెల్లూరు బీసీ కాలనీలో పెన్షనర్ మునికృష్ణయ్యశెట్టికి, దళితవాడలో మరో పెన్షనర్ శ్రీనివాసులు ఇళ్ళకు వెళ్ళి సీఎం పెన్షన్ సొమ్ము అందజేయనున్న నేపథ్యంలో వారి ఇండ్ల వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భీమనేని చిట్టిబాబు నాయుడు, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రగుంట్ల కృష్ణమ నాయుడు, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వై.వి.రాజేశ్వరి, జిల్లా టీడీపీ యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్‌యాదవ్, పార్లమెంట్ టీడీపీ ఎస్సీసెల్ ప్రధానకార్యదర్శి దేవసుందరం, మండల టీడీపీ అధ్యక్షుడు స్వామిదాస్, లోకనా?థ యాదవ్, రుద్రయ్యనాయుడు, జయశంకర్ నాయుడు, నియోజకవర్గ జనసేన కన్వీనర్ పొన్నా యుగంధర్, మండల జనసేన అధ్యక్షుడు సురేష్‌రెడ్డి, నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి రాజేంద్రన్, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షురాలు అరుణమ్మ, మండల బీజేపీ అధ్యక్షుడు ఆనందబాబు, జాయింట్ కలెక్టర్ విద్యాధరి, పంచాయతీరాజ్ ఎస్ఈ చంద్రశేఖర రెడ్డి, డీఆర్డీఏ పీడీ శ్రీదేవి, ఆర్డీవో శ్రీనివాసులు, విద్యుత్‌శాఖ ఎస్ఈ ఇస్మాయిల్, పంచాయతీరాజ్ డీఈ ఆనందరెడ్డి, ఎంపీడీవో హరిప్రసాద్‌రెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్, వెలుగు ఏపీఎం ఫరీద్‌మస్తాన్ పాల్గొన్నారు. సీఎం పర్యటన ఇలా....మార్చి ఒకటవ తేదిన ఉదయం విజయవాడ నుంచి విమానంలో బయల్దేరి 11.25 గంటలకు తిరుపతి విమానాశ్రయం చేరు కుంటారు. 11.35 గంటలకు అక్కడినుంచి హెలికాప్టర్‌లో బయల్దేరి 11.50 గంటలకు గంగాధరనెల్లూరుకు వస్తారు. 11.50 గంటల నుంచి 12 గంటల వరకు హెలిపాడ్‌లో ప్రజాప్రతినిధులను, అధికారులను పలకరించాక 12.10 గంటలకు పెన్షన్ లబ్ధిదారుల ఇంటికి చంద్రబాబు చేరుకుంటారు. 12.40 గంటల వరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. 1.30 గంటలనుంచి 2.30 గంటల వరకు గ్రామస్తులతో మమేకమవుతారు. 2.30 గంటలకు విజయవాడ బయల్దేరి వెళతారు.




**సమీకృత బాలుర వసతి గృహం ఎదురుగా ఉన్న డంపింగ్ యార్డ్‌ని ఎత్తివేయాలి**

# చల్ల చింతలపూడిలో అత్యంత ఘనంగా శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామివారి ఉత్సవాల రథోత్సవం

### అత్యంత వైభవంగా కనుల పండుగగా శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి రథోత్సవ వేడుకలు



**దెందులూరు ఫిబ్రవరి 27నవభూమి** చిన్న కాశీగా మోట్ట గ్రామాల్లో పేరుపొందిన అత్యంత ప్రాచీనమైన ప్రసిద్ధి చెందిన దెందులూరు మండలం చల్ల చింతలపూడి లోని శివాలయంలో శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఉత్సవాలను శివరాత్రి సందర్భంగా అంగరంగ వైభవంగా కనుల పండుగగా రెండవ రోజు స్వామివారిని భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో కనుల పండుగ జరిగింది.. జిల్లా నలుమూలల నుండి వందలాది మంది భక్తులు శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శించుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు శివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా కనులు పండుగ నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున స్వామివారి దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలక్కుండా ముందస్తు జాగ్రత్త గా ఆలయం వద్ద మెడికల్ క్యాంబును సైతం చల్ల చింతలపూడి శివాలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు

# నేడు దెందులూరు మండలంలో విద్యుత్తు ఉండని ప్రాంతాలు ఇవే



**దెందులూరు. ఫిబ్రవరి 27** మండలం, దెందులూరు సెక్షన్ పరిధిలో ఉన్న 33/11 %ఖఎ% దెందులూరు సబ్ స్టేషన్ పరిధిలోగల 33 కేవీ దెందులూరు ఫీడర మరమత్తుల చేయుటకు గాను శుక్రవారం నాడు ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 5:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున దాని పరిధిలో గల రామారావు గూడెం, పెరుగుడెం, మలకచర్ల, ధర్మారావుపేట గ్రామాలకు చెందిన వినియోగదారులు సహకరించాలని ఏలూరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ అంబేద్కర్ తెలిపారు

# దెందులూరులో పట్టభద్రుల ఓటు హక్కును వినియోగించుకున్న బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**దెందులూరు :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఏలూరు జిల్లా దెందులూరు గ్రామంలోని జడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన 348 పోలింగ్ బూత్‌లో బిజేపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారా మాంజనేయ చౌదరి తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు అనేది ఓ పెద్ద ఆయుధం అని ఓటు వేయడం మన బాధ్యత అని, ఓటు కలిగిన ప్రతి పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని గారపాటి చౌదరి కోరారు.

### ఒక చుక్క నీరు కూడా

# వృధా కాకుండా చూసుకోవాలి

- గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు
- ఆకాశవాణి అనంత మిత్ర ఫోన్ ఇన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్




**అనంతపురం, ఫిబ్రవరి 27 : నవభూమి** గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో తాగునీటి సమస్యల పరిష్కారానికిచర్యలు తీసుకుంటామని, ఒక చుక్క నీరు కూడా వృధా కాకుండా ప్రజలు చూసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు.అనంతపురం నగరంలోని ఆల్ ఇండియా రేడియో స్టేషన్ లో గురువారం ఉదయం 7:45 గంటల నుంచి 8:15 గంటల వరకు నిర్వహించిన ఆకాశవాణి అనంత మిత్ర ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొని జిల్లాలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో తాగునీటి సమస్యలపై నేరుగా ప్రజలకు జిల్లా కలెక్టర్ సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు పలు సమస్యలను తెలియజేయగా, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో తాగునీటి సమస్యల పరిష్కారం నిమిత్తమే ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సాగులో ఎంత నీరు అవసరమైతే అంత నీరు మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించారు. డ్రిప్ ఇరిగేషన్ సిస్టంని కూడా పాటించి నీటి వృధాని అరికట్టాలన్నారు.ఈ సందర్భంగా ఫోన్ ద్వారా పామిడి మండలం పి.కొండాపురం గ్రామం ఎస్సి కాలనీకి చెందిన నరేష్ మాట్లాడుతూ ఎస్సి కాలనీలో 350 కుటుంబాలు ఉన్నాయని, చిన్న వయసులోనే ఫ్లోరైడ్ వల్ల కాళ్లు వంకర్లు పోతున్నాయని, మినరల్ వాటర్ ప్లాంట్ లేక చాలా ఇబ్బంది పడుతున్నామని, పామిడి నుంచి ట్యాంకర్ల ద్వారా నీరు తీసుకొచ్చి ఒక బిందె పది రూపాయలకు అమ్ముతున్నారని, పంచాయతీ వాటర్ మూడు రోజులకు ఒకసారి వస్తోందని, ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయికి వచ్చి పర్యటన చేసి సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు.పెద్దవడుగూరు గ్రామానికి చెందిన రాఘవేంద్ర మాట్లాడుతూ పెద్దవడుగూరు గ్రామంలో తాగునీటి సరఫరా పైప్లైన్ లు అక్కడక్కడ లీక్ అవుతున్నాయని, దీంతో రోడ్లపై నీరు పారతోందని, బురద చేరి నీరు కలుషితం అవుతోందని, లీకేజీని అరికట్టాలని, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాలని కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెంటనే లీకేజీ సమస్యను అరికడతామన్నారు. ఆర్డబ్ల్యుఎస్ ఏఈ, ఎంపీడీవోలు బాధ్యతగా షెడ్యూల్ ఏర్పాటు చేసి ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులను శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతపురం రూరల్ మండలం ఏ.నారాయణపురం పంచాయతీకి చెందిన సుధాకర్ రావు మాట్లాడుతూ ఏ.నారాయణపురం, పాపంపేట, గణేష్ నగర్ కు ఒకటిన్నర నెలకు ఒకసారి మంచినీళ్లు వస్తాయని, నీరు వచ్చినా మంచి, ఉప్పునీరు కలిపి వదులుతున్నారని, పంచాయతీ నుంచి మూడు మోటార్లు ఉన్నాయని ఉప్పునీరు మాత్రమే వదులుతున్నారని, ఉప్పునీరు కాకుండా మంచినీరు నిత్యం అందించాలని కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామన్నారు.గార్లదిన్నె మండలం పాపినేపాలెంకు చెందిన మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత 15 ఏళ్ల నుంచి చెక్ డ్యామ్ ల వల్ల మాకు చాలా ఉపయోగముందని, చెక్ డ్యామ్ లను పూడ్చివేయడం వల్ల పశువులకు నీరు లేకుండా పోయిందని తెలిపారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు వచ్చి పరిశీలించి సమస్య పరిష్కరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా 15 మంది ఫోన్ ద్వారా పలు రకాల సమస్యలను జిల్లా కలెక్టర్ కు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ ఆర్.సురేష్, జడ్పి సిఈఓ రామచంద్రారెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ బాలరాజు, ఆల్ ఇండియా రేడియో డైరెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి

### బాల్య వివాహాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి


### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్



**అనంతపురం, ఫిబ్రవరి 27 : నవభూమి :**జిల్లాలో బాల్య వివాహాలు ఒక్కటి కూడా జరగకుండా అరికట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి కౌమార బాలికల సాధికారత మరియు బాల్య వివాహాల నిషేధం కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల వివాహాల నిర్మూలనపై క్షేత్రస్థాయిలో గ్రామస్థాయి కమిటీ సమావేశాలకు ఐసిడిఎస్ పిడి, సిడిపిఓలు హాజరై అక్కడి నుంచి ఫీడ్ బ్యాక్ తెలియజేయాలన్నారు. టీనేజీ ప్రెగ్నెన్సీపై హెల్త్ ఎడ్యుకేటర్స్ లతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లాలో మొత్తం 10 మంది హెల్త్ ఎడ్యుకేటర్స్ ఉండగా, వారు మెడికల్ అధికారులతో కలిసి వచ్చే నెలలో ప్రతి పీహెచ్సీ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆడపిల్లలను రక్షిద్దాం.. కూతురు అంటే ఒక ఆణిముత్యం.. అనే పోస్టర్లను కలెక్టరేట్ లోని డిస్ ప్లే బోర్డులో పెట్టాలన్నారు. టీనేజీ ప్రెగ్నెన్సీకి సంబంధించి జిల్లాలోని 70 పిహెచ్సిల పరిధిలో 100 మంది డాక్టర్లు ఉండగా, వారు ఇళ్ల తనిఖీ చేయాలన్నారు. జిల్లాలో 3,423 మంది గర్భవతులు ఉండగా, వాళ్ల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది, ఎలాంటి సలహాలు ఇచ్చారు, హైరిస్క్ ఎంతమంది ఉన్నారు అనేది వివరాలు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలోని ఆలయాల్లో, చర్చిలలో, మసీదుల్లో జరిగిన పెళ్లిళ్ల వివరాలపై నివేదిక అందించాలని ఎండోమెంట్ అసిస్టెంట్ డైరెక్టర్, డిఎండబ్ల్యూఓని ఆదేశించారు. బాల్య వివాహాలకు సంబంధించిన డేటాను ప్రతినెలా ఇవ్వాలని ఆదేశించారు. బాల్య వివాహాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అడ్డుకున్న బాల్య వివాహాలకు సంబంధించిన అమ్మాయిలకు స్కిల్ డెవలప్మెంట్ పై అవగాహన కల్పించాలని, నైపుణ్య పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలన్నారు. జన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో లక్ష్యం మేరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జాబ్ మేళాలకు సంబంధించిన పూర్తి స్థాయి ఆన్ లైన్ పోర్టల్ వివరాలు, బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాలకు సంబంధించి అన్ని శాఖల నుంచి నివేదికలను అందించాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టడంలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీలో మంచి నినాదాలతో వాల్ రైటింగ్స్ వేయించాలని జడ్పి సిఈఓకి సూచించారు. అలాగే కేజీబీవీలు, ప్రతి పాఠశాలల గోడలపై వాల్ రైటింగ్స్ వేయించాలని విద్య, సమగ్ర శిక్ష అధికారులను ఆదేశించారు. జిల్లాలో బాల్య వివాహాలు అరికట్టేందుకు ఏం చేయొచ్చు అనేదానిపై మరిన్ని సూచనలు అందజేయాలన్నారు. పోలీస్ శాఖ నుంచి బైండోవర్ డేటా అందించాలన్నారు. ప్రతినెలా డ్రాపౌట్స్ రిపోర్ట్స్ ఇవ్వాలని, డ్రాపౌట్స్ నివారణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు అనేదానిపై నివేదికలు అందజేయాలని ఆదేశించారు. బాల్య వివాహాలకు సంబంధించి కాపాడిన పిల్లలను 15 రోజులకు ఒకసారి మహిళా సంరక్షణ కార్యదర్శి తనిఖీ చేయాలని, ఇందుకు సంబంధించిన దాఖలాలను సచివాలయంలో, పోలీస్ స్టేషన్ లలో పెట్టుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి బియన్.శ్రీదేవి, డిసిపిఓ మంజునాథ్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, డివిఈవో వెంకటరమణ నాయక్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, జడ్పి సిఈఓ రామచంద్రారెడ్డి, ఎండోమెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆదిశేష నాయుడు, స్కిల్ డెవలప్మెంట్ జిల్లా అధికారి ప్రతాప్ రెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, జన శిక్షణ సంస్థ అధికారి సౌదాగర్, రెడ్స్ భానుజా, మెప్మా పిడి, డిప్యూటీ డిఈఓ, ఆర్డీటీ ప్రతినిధి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో పరాకాష్ఠకు కక్షసాధింపు చర్యలు

### పోసాని కృష్ణమురళి అరెస్ట్‌పై వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత



**అనంతపురం, ఫిబ్రవరి 27 : నవభూమి** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని.. కక్షసాధింపుల్లో మాత్రం సఫలం అవుతోందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. సినీ నటుడు పోసాని కృష్ణమురళి అరెస్ట్‌పై ఆయన స్పందించారు. గురువారం తన స్వగృహంలో మీడియాతో మాట్లాడారు. ఓ రాజకీయ పార్టీ కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కనీసం ప్రాథమిక విచారణ చేయడాకుండా రాత్రికి రాత్రే పోసానిని అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. 26వ తేదీ రాత్రి అరెస్ట్ చేసి నోటీసులో మాత్రం 27వ తేదీ రాత్రి అరెస్ట్ చేసినట్లు ఎలా పేర్కొంటారన్నారు. కూటమి ప్రభుత్వం తన కక్షసాధింపుల కోసం వ్యవస్థలను వాడుకుంటోందని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు మంచిది కాదన్నారు. పోలీసుల తీరుపై సాక్షాత్తూ హైకోర్టు మొట్టికాయలు వేస్తున్నా వారిలో మార్పు రాకపోవడం బాధాకరమని తెలిపారు. 9 నెలలుగా పాలనలో వైఫల్యం చెందుతున్న కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందన్నారు. కూటమిలోని పార్టీలకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా తప్పుడు కేసులు నమోదు చేస్తూ.. ప్రశ్నించే గొంతులను అణగదొక్కుతూ కక్షసాధింపు చర్యలకు పరాకాష్టకు చేరుస్తున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు. లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేయడానికే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పరిమితం అవుతున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడుతున్నాయని హెచ్చరించారు.

# ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల కుటుంబాలకు అండగా నిలిచిన పూర్వపు విద్యార్థులు

**మామిడికుదురు,ఫిబ్రవరి27.నవభూమి.** వారంతా పూర్వ విద్యార్థులు... 1989-90 సంవత్సరంలో మామిడికుదురు లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి చదివి ఉపాధిరీత్యా వివిధ ప్రాంతాల్లో వివిధ రంగాల్లో స్థిరపడిన వారే.వీరందరూ కలిసి ఒక వాట్సాప్ గ్రూపు క్రియేట్ చేసుకుని యోగక్షేమాలు అడిగి తెలుకోవడమే కాకుండా తాము చదివిన స్కూల్లో సమూహముతో అందరము కలిసి అనేక , పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ పాఠశాల అభివృదిల్లో భాగస్వాములు అవుతున్నారు.ఆపదలో ఉన్నవారికి ఎంతోకొంత సహాయం అందించాలనే తలంపుతో పలువురు విద్యార్థుల కోసం చేయి చేయి కలిపారు.ఆర్థికంగా, అనారోగ్యంగా ఇబ్బందులు పడుతున్నా నాలుగు కుటుంబాల వారికి చేయూత అందించాలనే లక్ష్యంతో రూ.1,50 లక్షలు సేకరించారు.ఈ మొత్తాన్ని నగరం,పాశర్లపూడి లంక గ్రామాలకు చెందిన తమతో చదువుకున్న నలుగురు స్నేహితుల కుటుంబాల వారికి అందజేసి తమ సేవా గుణాన్ని చాటుకున్నారు. తామంతా ఎపుడు ఆ కుటుంబాల వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.భవిష్యత్తులో మరింత విస్తృతంగా సేవలు అందించాలనే లక్ష్యంతో పలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు .. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాలూరి రాంబాబు, నయినాల సత్య దుర్గా ప్రసాద్ ( బుల్లి కొండ),తాడి దలీల, అల్లూరి కిషోర్ వర్మ,వేగి లక్ష్మి నారాయణ, చొల్లంగి చక్రపాణి, మెండా ఆదినారాయణ, ఈలి మురళీ కృష్ణ, చవ్వాకుల విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.



### సమీకృత బాలుర వసతి గృహం ఎదురుగా ఉన్న

# డంపింగ్ యార్డ్‌ని ఎత్తివేయాలి

**◆ సబ్ కలెక్టర్ భారద్వజ్ డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలని ఆదేశం ◆ ఆర్డర్స్ వస్తేనే ఎత్తివేస్తాం: సెక్రెటరీ తిరుమలేశ్వర్ రెడ్డి**

**కోసిగి.ఫిబ్రవరి27 (నవభూమి ) :** మండల కేంద్రమైన కోసిగి లోని సమీకృత బాలుర వసతి గృహం ఆవరణంలో అన్న డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కోసిగి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ సెక్రెటరీ వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్ మండల కార్యదర్శి అంజి మాట్లాడుతూ సమీకృత బాలుర వసతి గృహం డ్రైనేజీ సిస్టం, ప్రధాన గేటు, త్రాగునీరు, పరిసరాల శుభ్రంగా ఉంచాలని అలాగే డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలని అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రభుత్వాధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు అందజేసిన డంపింగ్ యార్డ్ ను ఎత్తివేయకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా అంగన్వాడి విద్యార్థులు హాస్టల్ విద్యార్థులు గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులు గ్రంథాలయానికి వస్తున్న విద్యార్థులు ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారని అన్నారు నూతనంగా వచ్చిన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ స్పందించి వసతి గృహం హాస్టల్ ను రెండు సార్లు సందర్శించి హాస్టల్ కు మౌలిక వసతులు, పరిసరాల శుభ్రతను, డ్రైనేజీ, సిస్టం మెయిన్ గేటు, ఏర్పాటు చేసి డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలని స్థానికంగా ఉన్న అధికారులకు ఆదేశించారు .వాటి విషయంపై పంచాయతీ సెక్రెటరీ తిరుమలేశ్వర రెడ్డి ని వివరణ కోరగా పంచాయతీ సెక్రెటరీ విద్యార్థి సంఘ నాయకులకు గేటు తో పాటు డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని,కానీ



డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలని మాకు పై నుంచి ఎలాంటి ఆర్డర్స్ రాలేదని ఆర్డర్స్ లేకుండా డంపింగ్ యార్డ్ ను ఎలా తొలగించడం కుదురుతుందని వారన్నారని వారు తెలుపడం వివరించారకరమని అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ కోసిగి మండలంలో ఉన్న సమీకృత బాలర వసతి గృహం ఎదురుగా ఉన్న డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలని ఆదేశాలు జారీ చేయాలని విద్యార్థి సంఘంగా కోరుతున్నామన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున అంగన్వాడి విద్యార్థులను హాస్టల్ విద్యార్థులను గ్రంథాలయానికి వచ్చే విద్యార్థులను సమీకరించి రాస్తారోక, ధర్నాలు, నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు, మురళి, ప్రసాద్, శ్రీధర్, వీరేంద్ర, శివ, యలప్ప, కృష్ణమోహన్, అనిల్,హాస్టల్ విద్యార్థులు నాగేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గ్రాడ్యుయేషన్ శాసనమండలి ఎన్నికలు



**బాపట్ల -నవభూమి :** గ్రాడ్యుయేషన్ శాసనమండలి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు.కృష్ణా, గుంటూరు పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలు బాపట్ల జిల్లాలోని 12 మండలాలలో గురువారం జరిగాయి.జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి రేపల్లె,బాపట్ల మండలాలలో విస్తృతంగా పర్యటించారు.రేపల్లె పట్టణం ప్రకాశం మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్‌లోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు.ఒకే ప్రాంతంలో 404,405,406,407,407ఎ ఐదు పోలింగ్ కేంద్రాలు,అక్కడే 3,340 మంది ఓటర్లు ఒకే పాఠశాల పరిధిలో ఉండడంతో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలోనికి వెళ్లి పోలింగ్ సరళిని ఆయన నిశితంగా పరిశీలించారు.పోలింగ్ విధానం,పోలింగ్ శాతంపై పిఓలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.స్వేచ్ఛగా ఓటు వేయడానికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ నేరుగా ఓటర్లతోనూ ఆయన మాట్లాడారు.క్యూలో నిల్చొని ఒక్కొక్కరు ఓటు వేయడానికి కొంత సమయం పడుతుందని ఓటర్లు ఆయన దృష్టికి తెచ్చారు. పోలింగ్ ప్రక్రియ వేగంగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు.సెక్టార్,రూట్ ఆఫీసర్లకు ఆయన పలు సూచనలు చేశారు.ఆయన వెంట రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు,తహసిల్దార్ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.శాసనమండలి ఎన్నికలలో శాంతిభద్రతలకు ఎక్కడ ఎలాంటి విఘాతం కలగలేదని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు.బాపట్ల పట్టణం మున్సిపల్ ఉన్నత



జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



పాఠశాల ప్రాంగణంలోని 413, 414, 413-ఏ పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.413 పోలింగ్ కేంద్రం పరిధిలో 546 మంది ఓటర్లు ఉండగా, మధ్యాహ్నం 1:45 గంటలకు 300 ఓట్లు పోలయ్యాయని సంబంధిత పిఓ కలెక్టర్‌కు వివరించారు. బాపట్ల పట్టణంలో పోలింగ్ సరళిని ఆయన పరిశీలించారు.అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు.ఓటర్లంతా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు.బాపట్ల జిల్లాలోని బాపట్ల,వేమూరు,రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 12 మండలాలలో ఎన్నికలు జరుగుతున్నాయని చెప్పారు.పట్టభద్రుల ఓట్లు అధికంగా ఉన్న రేపల్లె,బాపట్ల మండలాలలో పరిశీలించామన్నారు. ఓటర్లకు సమస్యలు రాకుండా చర్యలు తీసుకుం టున్నా మన్నారు.ఆయన వెంట జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,బాపట్ల ఆర్డిఓ పి. గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి శ్రీనివాసరావుపై కేసు నమోదు చేయాలి

**◆ జై భీమ్ రావ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్రే కోటయ్య**



**బాపట్ల -నవ భూమి :** బాపట్ల మున్సిపల్ హైస్కూల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు పోలింగ్ స్టేషన్‌కు వెళ్లి గేటుకు అడ్డంగా నిలుచుని దౌర్జన్యాలకు దారుణాలకి పాల్పడ్డారని జై భీమ్ భారత్ రావ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్రె కోటయ్య,నియోజకవర్గ అధ్యక్షుడు కొచ్చర్ల వినయ్ రాజు తెలిపారు.గురువారం రాత్రి వారి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ టిడిపి పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు అన్యాయంగా పిడిఎఫ్ కార్యకర్త ఎస్.అనిల్ కుమార్‌పై దాడి చేయటం జరిగిందన్నారు.144 సెక్షన్ అమల్లో ఉండగా గొల్లపల్లి శ్రీనివాసరావు తన అనుచరులతో గుంపుగా వెళ్లటం ఎన్నికల నియమావళి నిబంధనలకు విరుద్ధం అన్నారు. వెంటనే గొల్లపల్లి శ్రీనివాసరావుపై కేసు నమోదు చేయాలని కోరారు.తెలుగుదేశం పార్టీకి స్థానిక ఎమ్మెల్యే వేగేష్ నరేంద్ర వరకు చెడ్డ పేరు తెచ్చే విధంగా గొల్లపల్లి శ్రీనివాసరావు చేస్తున్న క్రియలను గమనించాలని కోరారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మూడు నెలల పొడిగింపు : జిల్లా కలెక్టర్

**చిత్తూరు,ఫిబ్రవరి 27** :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మూడు నెలలు పాటు మార్చి 01, 2025 నుండి మే 31,2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా ఐ ఏ ఎస్ వారు గురువారం నాడు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ప్రస్తుతం ఫిబ్రవరి 28,2025 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే మార్చి 01,2025 నుండి మే 31,2025 వరకు అక్రిడేషన్ పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ మరియు డిఎంఏసి చైర్మన్ సుమిత్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

## 3,4,తేదీలలో బీసీ కార్పొరేషన్ దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలు



**కోసిగి.ఫిబ్రవరి27(నవభూమి)** :మండల కేంద్రమైన కోసిగి ఎంపిడిఓ కార్యా లయంలో బీసీ కార్పొరేషన్ రాయితీ రుణాలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారులకు మార్చి 3 వతేదీన అనగా సోమ వారంనాడు .కోసిగి మండల పరిధిలోని అన్ని గ్రామములకు సంబంధించి స్టేట్ బ్యాంకు లో దరఖాస్తు చేసుకున్నటువంటి దరఖాస్తు దారులందరికీ ఇంటర్వ్యూలు నిర్వహించ బడునని ఎంపిడిఓ వెంకటేశ్వరులు తెలిపారు.అలాగే రెండవరోజున 4 తేదీ అనగా మంగళవారం రోజున గ్రామీణ బ్యాంకు మరియు కెనరా బ్యాంకు వారికి సంబంధిత బ్యాంకు మేనేజర్ వారి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించబడునని ఆయన తెలిపారు. కాగా కోసిగి మండల పరిధిలోని అన్ని గ్రామములనుండి మూడు బ్యాంకులకు కలిపి మొత్తం 526 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. కోసిగి మండలానికి 50 యూనిట్లకు సంబంధించి రాయితీ ఋణాలు 94.50 లక్షలు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

### 97 శాతం నమోదైన ఓటింగ్ నమోదు





**మాడుగుల ఫిబ్రవరి 27 నవభూమి :** మాడుగుల నియోజకవర్గంలోని ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ గురువారం మాడుగులలో ప్రారంభమయ్యింది.మాడుగులజిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.నాలుగు మండలాల్లో 270 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును కలిగి ఉన్నారు.వారిలో మాడుగుల మండలం లోని 55 మంది , చీడికాడ మండలం లోని 46 మంది , కె.కోటపాడు మండలం లోని 108 మంది , దేవరాపల్లి మండలం లోని 61 మంది ఉపాద్యాయులు ఓటు హక్కును కలిగి ఉన్నారు.ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.97 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది.4 మండలాల్లో 270 మంది ఉపాద్యాయులు ఉండగా 263 మంది ఉపాద్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం...



**కోసిగి :ఫిబ్రవరి 27 (నవభూమి )** :మార్చి 1 నుంచి 15 తేదీ వరకు జరిగే ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు కోసిగిలోని నారాయణ ,,ప్రభుత్వ జూనియర్ కళాశాలల పరీక్ష కేంద్రాల చీఫ్ సూపర్ండెంట్లు దౌలత్ సాబ్,మరియు లక్ష్మి దేవిలు వేరువేరుగా తెలిపారు. గురువారం నాడు వారు విలేకరులతో మాట్లాడుతూ కోసిగి లో రెండు సెంటర్లలో ఇంటర్ పరీక్షలు జరుగుతున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షాకేంద్రానికి సంబంధించి డిపార్ట్మెం టల్ ఆఫీసర్ గా గోవిందు ,నారాయణ కళాశాల పరీక్ష కేంద్రానికి సంబంధించి డిపార్ట్మెంట్ ఆఫీసర్ గా నూరు అహమ్మద్ ల ను పై అధికారులు నియమించినట్లు తెలిపారు. మండలంలోని కేజీబీవీ, ఏపీ మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ,నారాయణ కళాశాల కు సంబంధించి జూనియర్ ఇంటర్, సీనియర్ ఇంటర్ చదివే మొత్తం 717 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ పరీక్ష కేంద్రాలలో ఇంటర్ పరీక్షలు రాస్తున్నట్లు వారు తెలిపారు. నారాయణ కళాశాల పరీక్ష కేంద్రంలో 8 మంది ,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 10 మంది ఇన్విజిలేటర్స్ , ఉన్నట్లు వారు తెలిపారు. ఉదయం 9 నుండి 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని,పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు అరగంట ముందు పరీక్ష కేంద్రానికి రావాలన్నారు. రెండు పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు కూడా ఉన్నట్లు తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నీటి సౌకర్యము, వైద్య బృందము, అలాగే కాపింగ్ కు పాల్పడకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి నట్లు, అలాగే 144 సెక్షన్ కూడా అమలులో ఉన్నట్లు వారు తెలిపారు.

## జుమ్మలదిన్నెలో అప్పుల బాధతో రైతు ఆత్మహత్య...



**కోసిగి.ఫిబ్రవరి27 (నవభూమి )** కోసిగి మండల పరిధిలోని జుమ్మలదిన్నె గ్రామంలో బెందుల తిక్కయ్య (50) అనే రైతు అప్పుల బాధను భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య కు పూనుకున్నాడు.బుధవారం నాడు రాత్రి భోజనం చేసిన తరువాత పురుగుల మందు సేవించి నిద్రకు ఉపక్రమించినట్లు, గురువారం నాడు తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో గమనించి కోసిగి ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే కోసిగి ఆసుపత్రిలో చికిత్స చేసి 108 అంబులెన్స్ లో ఆదోని ఆసుపత్రికి తరలించగా అక్కడ కొలుకోలేక తిక్కయ్య మృతి చెందినట్లు వారు తెలిపారు.ఈ మేరకు పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.కాగా మృతునికి భార్య మాదేవి ఒక కొడుకు ఇద్దరు కూతుర్లు ఉన్నట్లు తెలిసింది. కుటుంబ యజమానిని కోల్పోయి అనాదలైనట్లు బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## నేడు ఎంపీడీఓ సుబ్బరాజు పదవీ విరమణ

### ఘనంగా పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారుల ఏర్పాట్లు



**కౌతాళం, ఫిబ్రవరి27(నవభూమి):**కౌతాళం మండల ఎంపీడీఓ సుబ్బరాజు శుక్రవారం పదవీవిరమణ చేయనున్నట్లు ఎంపీడీఓ కార్యాలయ అధికారులు తెలిపారు.సుబ్బరాజు కౌతాళం మండల ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పరిపాలనలో తనదైన ముద్ర వేసుకున్నారు. పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం స్థానికకార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కార్యాలయ అధికారులుతెలిపారు.

## కలెక్టర్ తమీమ్ అన్సారియాని కలిసిన ఎరిక్షన్ బాబు





**యర్రగొండపాలెం-నవభూమి** :యర్రగొండపాలెం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గ పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ని కలిసి నియోజకవర్గంలోని పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు . ఈ సందర్బంగా ముఖ్యంగా జగనన్న కాలనీలలో బినామీ ప్లాట్ల రద్దు, పట్టణంలోని ఉర్దూ స్కూల్ ను హైస్కూల్ గా అప్ గ్రేడ్ చేయడం, గ్రామాలలో నీటి సమస్యలు వంటివి కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా సమస్యలపై సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు న్నరు. పుల్ల చెరువు మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రసాదు చిన్నకల్లేరు సమస్యను కలెక్టర్ కు తెలియజేశారు. జనసేన పార్టీ నాయకుడు డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## ప్రతి శనివారం ఆశ్రమ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత బస్సు సర్వీస్ ప్రారంభం

### జంగారెడ్డిగూడెం నుండి వయా మండూరు మీదుగా ఆశ్రమం ఆసుపత్రికి బస్ సర్వీస్





**దెందులూరు నవభూమి ఫిబ్రవరి 27 :**దెందులూరు నియోజకవర్గం లోని ఏలూరు పరిసర ప్రాంతంలో మల్కాపురం పాలగూడెం పరిధిలో ఉన్న అల్లూరి సీతారామరాజు మెడికల్ కాలేజీ (ఆశ్రమం) ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్రతి శనివారం ఉదయం 8 గంటలకు జంగారెడ్డిగూడెం నుండి ఉచిత బస్సు సర్వీసును నిర్వహిస్తున్నామని ఆశ్రమ ఆస్పత్రి పి ఆర్ ఓ ప్రసాద్ తెలిపారు. మన ఆస్పత్రి మన ఆశ్రమం మన ఆరోగ్యం ప్రతి శనివారం అశ్వరావు పేట రోడ్డు హైస్కూల్ దగ్గర నుండి జంగారెడ్డిగూడెం బస్టాండ్ ఆటోనగర్ .గురువాయిగూడెం. దేవులపల్లి. అడ్డరోడ్డు. ఆడమిల్లి కామవరపు కోట. ద్వారకా తిరుమల అడ్డరోడ్డు. తడికలపూడి వేగివాడ కన్నాపురం అడ్డరోడ్డు చక్రాయ గూడెం .మండూరు. అక్కిరెడ్డిగూడెం గంగన్నగూడెం గాలాయగూడెం గోపన్నపాలెం సోమవారపు పాడు గ్రామాల మీదుగా ఆశ్రమ ఆస్పత్రికి ఉచితంగా పేషెంట్లు సౌకర్యార్థం బస్సు సర్వీసును ఏర్పాటు చేశామని ప్రతి శనివారం ఈ బస్సు సర్వీసు వస్తుందని(నడుస్తుందని) ఆశ్రమ ఆస్పత్రి పీఆర్వో ప్రసాద్ తెలిపారు. ఆశ్రమ ఆస్పత్రి ఆధ్వర్యంలో అత్యంత నాణ్యమైన వైద్యం తక్కువ ధరకే నైపుణ్యం కలిగిన డాక్టర్లతో వైద్య సేవలు అందిస్తూ పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ఆశ్రమ ఆస్పత్రి ముందుకు వెళు తుందని ఆశ్రమ ఆస్పత్రి పి ఆర్ ఓ ప్రసాద్ తెలిపారు.

# రహదారుల నిర్మాణంలో అధికారుల పనితీరు మారాలి

**జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి**





**బాపట్ల – నవభూమి :** గుంతల రహిత రహదారుల నిర్మాణంలో అధికారుల పనితీరు మారాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. రేపల్లె-నిజాంపట్నం,చెరుకుపల్లి-నిజాంపట్నం,పిట్టలవానిపాలెం,నగరం మండలాలలో రహదారుల మరమ్మతు పనులను జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు.మరమ్మతు పనులు సక్రమంగా జరగకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.ఆయా రహదారులను కలెక్టర్ పరిశీలించారు.గుంతలు రహిత కార్యక్రమం కింద పనులు మంజూరై మూడు నెలలు గడిచిందన్నారు.నేటికి కొన్ని ప్రాంతాలలో పనులు ప్రారంభించక పోవడం ఏమిటని ఆర్ అండ్ బి అధికారులను ఆయన ప్రశ్నించారు.రహదారులపై గోతులు పడి వాహనదారులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే అధికారులకు పట్టడం లేదా అని నిలదీశారు.ప్రజల ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి గుంతల రహిత కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టిందన్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం పనులలో పురోగతి కనిపించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.పివిపాలెం మండలంలోని 13 కిలోమీటర్ల మేర ఆర్అండ్బి అధికారులు చేపట్టిన మరమ్మతు పనులను ఆయన పరిశీలించారు.రహదారిపై నడుచుకుని వెళ్తూ స్థానికులతోనూ కలెక్టర్ మాట్లాడారు.మరమ్మతు పనులు ఎప్పుడు జరిగాయి,ఎలా జరుగుతున్నాయి,ప్రజలకు ఉపయోగంగా ఉందా,అంటూ అరా తీశారు.ప్రజల సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు సూచించినప్పటికీ పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు.ప్రజల ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకోకపోవడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు.ప్రజా ప్రయోజనం దృష్టిలో పెట్టుకుని అధికారులు బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు. ఆయన వెంట ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# మాడుగులలో ఘనంగా శివ పార్వతుల కళ్యాణం

**మాడుగుల ఫిబ్రవరి 27 నవభూమి :** మండల కేంద్రం మాడుగుల మహా శివరాత్రి సందర్భంగా బుధవారం రాత్రి శ్రీ కృష్ణ భూపాళేశ్వర స్వామి వారి ఆలయం లో శివ పార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసరావు ఆధ్వర్యం లో స్వామి వారి కళ్యాణం అతి వైభవంగా జరిగింది.ఈ కళ్యాణం లో ఆలయ కమిటీ ప్రతినిధులు పలువురు దంపతులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రుల ఎన్నికలకు పటిష్టమైన భద్రతా చర్యలు

◆ ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం ◆ జిల్లా ఎస్పీ తుషార్ డూడి









**బాపట్ల – నవభూమి :** పట్టభద్రులు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు.ఉమ్మడి గుంటూరు-కృష్ణ జిల్లాల గ్రాడ్యుయేషన్ శాసనమండలి ఎన్నికలు గురువారం బాపట్ల జిల్లాలోని బాపట్ల,వేమూరు, రేపల్లె నియోజకవర్గాలలో జరుగుతున్న నేపథ్యంలో ఎస్పీ సుడిగాలి పర్యటన చేస్తూ పలు పోలింగ్ కేంద్రాలను స్వయంగా సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు.క్యూలైనులు,ఎన్నికల తీరును,భద్రత చర్యలను పర్యవేక్షించారు.ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని,ఓటర్లు ఇబ్బందిపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పోలింగ్ కేంద్రంలోకి పంపాలని,ఎలక్ట్రానిక్ పరికరాలు,నిషేధిత వస్తువులు అనుమతించవద్దని విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు,సిబ్బందిని ఆదేశించి పలు భద్రతాపరమైన సూచనలు చేశారు.బాపట్ల పట్టణం,కర్లపాలెం,రేపల్లె పట్టణం, వేమూరు,అడవుల దీవి,వేమూరులతో పాటు ఇతర పలు పోలింగ్ కేంద్రాలను ఎస్పీ సందర్శించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కృష్ణ-గుంటూరు గ్రాడ్యుయేషన్ శాసనమండలి ఎన్నికలకు జిల్లాలోని బాపట్ల,రేపల్లె,వేమూరు నియోజకవర్గాలలోని 15 ప్రాంతాలలో 34 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్నాయన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.9 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు.అవి కర్లపాలెం,రేపల్లె,చుండూరులలో ఉన్నాయన్నారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి అధిక సంఖ్యలో పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఏదైనా అనుకోని సమస్య తలెత్తితే వెంటనే చేరుకునే విధంగా 6 రూట్ మొబైల్ పార్టీలను,6 స్ట్రైకింగ్ ఫోర్స్,2 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలను సిద్ధంగా ఉంచామన్నారు.ఏదైనా అవాంఛనీయ ఘటన చోటు చేసుకుంటే ప్రత్యేక బృందాలు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకొని సమస్యను పరిష్కరించి శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటాయన్నారు.జిల్లాలో మొత్తం 270 మంది పోలీసులు ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారన్నారు.వీరిలో ఒక అడిషనల్ ఎస్పీ,ఇద్దరు డిఎస్పీలు,ఏడుగురు సీఐలు,13 మంది ఎస్సైలు ఉన్నారని తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందన్నారు.పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఎవరు గుంపులుగా ఉండరాదన్నారు.ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు ఆటంకాలు కలిగించాలని ప్రయత్నించిన,అవాంఛనీయ ఘటనలు సృష్టించిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.పట్టభద్రులు స్వేచ్ఛగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ,సంబంధిత పరిధిలోని పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బిందు , తుంపర్ల సేద్యానికి ప్రోత్సాహకం

◆ ఎస్సీ , ఎస్టీ రైతులకు 100 శాతం రాయితీతో పరికరాలు ◆ సన్న చిన్న కారు రైతులకు 90 శాతం రాయితీ

◆ 5- 10 ఎకరాలు మధ్య భూమి కలిగిన పెద్ద రైతులకు 70 శాతం రాయితీ

◆ పోరుమామిళ్ళ ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాసులు రెడ్డి



**కాశినాయన ఫిబ్రవరి 27 ( నవభూమి ) :**వ్యవసాయ రంగంలో కీలకమైన సుక్ష్మ ,సేద్య పరికరాలను రాయితీపై ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఐదేళ్ళపాటు జగన్ నష్టాన్ని సరి చేయడానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. బిందు , తుంపర్ల వ్యవసాయానికి ప్రోత్సాహించడానికి సన్నాహాలు చేపట్టింది. దీని వల్ల రైతులకు ఉపయోగం కలగనుంది.ఎస్సీ , ఎస్టీ రైతులకు 100 శాతం రాయితీ ఎస్సీ , ఎస్సీ రైతులకు 100 శాతం రాయితీతో ఈ పరికరాలను అందిస్తుంది. ఐదు ఎకరల లోపు భూమి ఉన్న రైతులకు రూ 2 .18 లక్షల వరకు రాయితీపై పరికరాలు అందిస్తారు. ముఖ్యంగా ఉద్యాన , వాణిజ్య , పంటలను సాగు చేసే రైతులకు ఊరట కలిగించే రీతిలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వైయస్సార్ ప్రభుత్వం గడిచిన అయిదేళ్ళలో తుంపర , బిందు సేద్యం కింద రైతులకు ఉపయోగించే పరికరాలను రాయితీ ఇవ్వలేదు. రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగిన రాయితీ ఉసే లేకుండా పోయింది. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం తిరిగి రాయితీలు ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 5 - 10 ఎకరాలు మధ్య ఉన్న రైతులకు కూడా మంచి అవకాశం, 5 - 10 ఎకరాలు మధ్య భూమి కలిగిన పెద్ద రైతులు కూడా 70 శాతం రాయితీతో గరిష్ఠంగా రూ 3. 46 లక్షల వరకు బిందు సేద్యం పరికరాలను అమర్చుకోవచ్చు తుంపర్ల సేద్య పరికరాలను 45 - 55 శాతం రాయితీ పై అందించబడును 3 ఇంచ్చి 30 పైపులు , 5 గన్ తో కలిపి రూ 17,158 / 41 పైపులు 9 గన్ తో అయితే రూ 23 ,763/ రైతు వాట చెల్లించి పొందవచ్చును.దరఖాస్తు చేసుకొనుటకు రైతులు కావలసిన పత్రాలు 1బీ , ఫీల్డ్ మ్యాప్ , ఆధార్ కార్డు , బ్యాంకు పాసు పుస్తకము , నఖలు , తీసుకొని సంబంధిత రైతు సేవ కేంద్రం నందు నమోదు చేసుకోవాలి





.తరువాత కంపిని ప్రతినిధులు ప్రాథమిక సర్వే చేసి డ్రిప్ డిజైన్ చేసి మొత్తం అమౌంట్ రాయితీ వివరాలు రైతుకి వివరిస్తారు. రైతు వాట అమౌంట్ ను రైతు చెల్లించిన వెంటనే జిల్లా కలెక్టర్ వారి పరిపాలన అనుమతితో డ్రిప్ పరికరాలను అమర్చడం జరుగుతుంది.రైతులు స్వదినియోగం చేసుకోవాలి పోరుమామిళ్ల ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాసులు రెడ్డి పోరుమామిళ్ళ ఉద్యాన శాఖ పరిధిలో ఉన్న పోరుమామిళ్ళ , శ్రీ అవధూత కాశినాయన , కలస పాడు , బీ కోడూరు , బ్రహ్మగారి మఠము , రైతులకు బిందు , తుంపర్ల సేద్యం పరికరాలను రాయితీ పై ఇవ్వడానికి సంబంధిత మండలాల్లోని రైతు సేవ కేంద్రంలో అధికారులను సంప్రదించాలని కోరారు. ఇప్పటికే గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నాం. ఎస్సీ ఎస్టీ రైతులకు 90 శాతం రాయితీ పై పరికరాలను అందిస్తున్నాము. ప్రతి సన్న చిన్న , పెద్ద రైతులు ప్రతి ఒక రైతు ఉపయోగించుకోవాలన్నారు.

## తెలుగుదేశం కూటమి పార్టీ నాయకులందరూ కలిసి బాగా పనిచేశారు

### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సమన్వయంతో ఎమ్మెల్సీ విజయానికి అందరూ బాగా పనిచేశారు

### టిడిపి మహిళా నియోజకవర్గ నాయకురాలు ముంగర ఉమాదేవి



**దెందులూరు ఫిబ్రవరి 27 :**ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలకు జరిగినటువంటి ఎమ్మెల్సీ ఎన్నికలకు ఆది నుండి నేటి వరకు దెందులూరు నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గారి గెలుపు కొరకు కష్టపడి నటువంటి ప్రతి ఒక్కరికి మండలాల తెలుగుదేశం మహిళలకు నాయకులకు.జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ, భారత జనతా పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, పంచాయతీ గ్రామ నాయకులు, కార్యకర్తలకు, బూత్ ఇన్చార్జులు, ఏజెంట్లుకు గెలుపు కోసం కష్టపడినటువంటి ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదములు. తెలియపరుస్తున్నానని కొల్లేటి ఆడపడుచు తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు పైడి చింతపాడు గ్రామానికి చెందిన ముంగర ఉమాదేవి కోరారు. అందరి కృషితో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారి సమన్వయం ఆదేశాలు ప్రణాళిక కచ్చితంగా ఎమ్మెల్సీ విజయానికి అవకాశాలు నూటికి నూరు చేతం ఉన్నాయని దెందులూరు నియోజకవర్గం మహిళ నాయకురాలు ముంగర ఉమాదేవి ఆశాభావం వ్యక్తం చేశారు

## పోలింగ్ సరళి పరిశీలించిన కూటమి అభ్యర్థి ఆలపాటి





**బాపట్ల - నవభూమి :** ఉమ్మడి గుంటూరు - కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరుగుతున్న ఎన్నికల పోలింగ్ తీరును కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ కూటమి నేతలతో కలిసి పరిశీలించారు.అనంతరం అధికారులను ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని,పోలింగ్ కేంద్రాల్లో ఉన్న సౌకర్యాలపై ఓటర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆయనతోపాటు టిడిపి నేతలు సచిన్,మానం విజేత,పల్లం సరోజిని,కూచిపూడి ఝాన్సీ రాణి,నజ్మా,అడే వంశీ,ఐనంపూడి షాలెంరాజు తదితరులు ఉన్నారు.

# శివనామస్మరణతో మార్మోగిన కాల్వబుగ్గ



**ఓర్వకల్లు-నవభూమి :** మండలంలోని కాల్వబుగ్గ రామేశ్వ రస్వామి క్షేత్రం శివనామస్మరణతో మార్మోగింది. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా భక్తులతో రామేశ్వరస్వామి ఆలయం కిటకి టలాడింది. అంతకు ముందు కాల్వ గ్రామం నుంచి ఉత్సవమూర్తులను మేళతాళాలు, నందికోల సేవతో కాల్వబుగ్గ క్షేత్రానికి పల్లకిలో తీసుకువ చ్చారు. భక్తులు స్వామి, అమ్మ వార్లను దర్శించుకుని అభిషేకాలు, కుంకుమార్చనలు చేశారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, టీడీపీ సీనియర్ నాయకుడు గౌరు వెంకటరెడ్డి, గౌరు తనయుడు జనార్ధనరెడ్డి, టీటీడీ బోర్డు సభ్యుడు మల్లెల రాజశేఖర్ ఆయన సతీమణి జ్యోతి స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు చేశారు. ఆలయ ఈవో మద్దిలేటి, ప్రధాన అర్చకులు కల్లె లక్ష్మీనారాయణ శర్మ, కల్లె లక్ష్మీనరసింహ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆర్యవైశ్య సంఘం, లింగాయతల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ కేంద్రాన్ని మల్లెల రాజశేఖర్ ప్రారంభించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వాటర్ ప్యాకెట్లు భక్తులకు పంపిణీ చేశారు. మల్లెల రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభ బండి భక్తులను ఆకట్టుకుంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కర్నూలు రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కాటినేని నారాయణ, కాకి దేవేంద్ర, రామాంజనేయ శర్మ, పెద్ద మల్లయ్య, ఎం.లక్ష్మీదేవి, మాశపోగు వరలక్ష్మి, తెలుగు లక్ష్మీదేవి, ప్రభావతమ్మ, పద్మావతమ్మ, మాతృనాయక్, ఆయా గ్రామాల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.నగరంలో శివరాత్రి వేడుకలు,కర్నూలు నగరంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం నగరంలోని వివిధ ఆలయాలకు భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే క్యూలైన్లలో నిల్చుని స్వామివారి, అమ్మవార్లను దర్శించుకున్నారు.జగన్నాథ గట్టుకు పోటెత్తిన భక్తులు: నగర శివారులోని జగన్నాథ గట్టుపై వెలసిన రూపాల సంగమేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. జగన్నాథగట్టు అభివృద్ధి సమితి, దేవాదాయ శాఖ, దిన్నెదేవ రపాడు గ్రామపంచాయతీల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వాహ కులు భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని క్యూలైన్లు, బారికేడ్లు, అన్నప్రసాద పంపిణీ అభివృద్ధి సమితి ప్రతినిధులు పి. నరసింహారెడ్డి, మల్లికార్జున రెడ్డి, ఎస్. శ్రీనివా సరెడ్డి, ఇతర సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టారు. బుధవారం ఉదయం 5 గంటల నుంచి స్వామివారికి అభిషేకాలు ప్రారంభించారు. ఆలయ ప్రధాన అర్చకుడు సురేశశర్మ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి భక్తులు స్వయంగా క్షీరాభిషేకం చేసేలా ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం ఒంటి గంటకు స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులకు టీడీపీ నాయకుడు, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన పెరుగు పురుషోత్తమరెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో అన్నప్రసాదం పంపిణీ చేశారు. బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ వేళ స్వామివారికి నిర్వహించిన అభిషేక కార్యక్రమంలో వందలాది భక్తులు పాల్గొన్నారు. గురువారం వేకువ జామున 3 గంటలకు శివపార్వతుల కల్యాణం, స్వామివారి ప్రాకార పల్లకి సేవ నిర్వహిస్తారు. ఆలయ ఈవో గుర్రెడ్డి, దేవస్థానం సిబ్బంది సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో శివరాత్రి పూజలు కొనసాగించారు. ఈ పూజలకు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, నందికొట్కూరు టీడీపీ ఇనచార్జి గౌరు వెంకటరెడ్డి దంపతులు హాజరై పూజలు నిర్వహించారు. అలాగే కర్నూలు నగరానికి చెందిన ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు.నగరంలోని సంకల్‌బాగ్‌లోని హరిహర క్షేత్రంలోని భవానీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. నగర బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యం లో స్వామివారికి ప్రాతఃకాలం నుంచీ రుద్రాభిషేకాలు ప్రారంభించారు. అర్ధరాత్రి రాత్రి లింగోద్భవ కాలంలో భక్తులచే అభిషేకాలు ఏర్పాటు చేశారు. బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్ష కార్యదర్శులు సండేల్ చంద్రశేఖర్, చల్లా నాగరాజ శర్మ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ సతీమణి టీజీ రాజ్యలక్ష్మి, కుడా ఛైర్మన సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ప్రముఖ వైద్య నిపుణుడు డబ్ల్యూ సీతారాం తదితరులు పాల్గొన్నారు. గుత్తిరోడ్డులోని సూర్యనారాయణ స్వామి ఆలయంలో గౌరీ శంకర స్వామికి విశేష పంచామృతాభిషేకాలు, రుద్రాభిషేకాలు, అర్చనలు నిర్వ హించారు. నవగ్రహ, లక్ష్మీగణపతి, మూలమంత్ర సహిత అఘోర పాశు పత, లలితా సహస్రనామ హోమాలు చేశారు. రాత్రి లింగో ద్భవ సమయంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు చేపట్టారు. బళ్లారి చౌరస్తారోడ్డులోని వాసవీనగర్‌లోగల శివాలయంలో శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని ఉమా సహిత మహేశ్వర స్వామి వారికి ప్రత్యేక పంచామృతాభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులతో ఊరేగింపు నిర్వహించారు. సప్తగిరినగర్‌లోని కైలాసగిరి ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకాలు చేపట్టారు. నగరేశ్వర ఆలయంలో శివరాత్రి సందర్భంగా స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, స్వామి, అమ్మవార్లకు కల్యాణం చేపట్టారు. బి.క్యాంపులోని శంకరమందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిదంబరరావు వీధిలోని శంకర మఠంలో కామాక్షి సహిత చంద్రమౌళీశ్వర స్వామికి పూజలు చేశారు. అశోక్‌న గర్‌లోని ఆంజనేయస్వామి, ద్వారకామాయి సాయిబాబా దేవస్థానంలోని శివాలయంలో, అశోక్‌నగర్ రోడ్డులోని మల్లికార్జున స్వామి దేవాలయంలో, అశోక్‌నగర్ కేసీ కెనాల్ సమీపంలోని శివరామాలయంలో, పాతనగరం లోని రంగరాజ వీధిలోని శివాలయంలో, జడ్పీలోని శివాలయంలో, కిసాన ఘాట్‌లోని సంగమేశ్వర ఆలయంలో బిల్వార్చనలు, కుంకుమార్చనలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు.శివ రామాలయంలో గౌరు దంపతులు పూజలు: నగరంలోని మాధవీ నగర్‌లోగల శివ రామాలయంలో బుధవారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, నందికొట్కూరు నియోజిక వర్గం టీడీపీ ఇనచార్జి గౌరు వెంకటరెడ్డి దంపతు లు పూజలు నిర్వహించారు. ఆలయంలో లింగస్వరూపమూర్తి అయిన మహా శివునికి పంచామృతాభిషేకం నిర్వహించారు.కమనీయం.. నీలకంఠేశ్వరుడి కల్యాణం.మహాశివరాత్రి సందర్భంగా గూడూరులో భువనేశ్వరి, నీలకంఠేశ్వరస్వామి కల్యాణం కమనీయంగా సాగింది. బుధవారం ఆలయంలో స్వామి, అమ్మవార్లకు అభిషేకాలు, కుం కుమార్చనలు నిర్వహించారు. అనంతరం ప్రభోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పురోహితుడు నాగరాజు, నీలకంఠేశ్వరస్వామి భక్త బృందం పాల్గొన్నారు. అలాగే చనుగొండ్ల గ్రామంలో నాగలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్లకు కల్యాణాన్ని జరిపించారు. అనంతరం ప్రభోత్సవం చేపట్టారు. గురువారం గూడూరు, చనుగొండ్ల గ్రామాల్లో రథోత్సవం నిర్వహించనున్నారు.

# ఒకటో తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు

**అనంతపురం-నవభూమి :** ఇంటర్ పరీక్షలకు అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మార్చి ఒకటో తేదీ నుంచి 15 వరకూ ప్రధాన పరీక్షలు నిర్వహించనున్నారు. 1వ తేదీ నుంచి ఫస్ట్ ఇయర్, మూడో తేదీ నుంచి సెకెండ్ ఇయర్ పరీక్షలు నిర్వహించనున్నారు. జిల్లా వ్యాప్తంగా 63 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. నిర్ణీత తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ పరీక్షలు జరగనున్నాయి. ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 25,730 మంది, సెకెండ్ ఇయర్ విద్యార్థులు 22,960 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.ఐదు సిట్టింగ్ స్క్వాడ్, మూడు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు.జిల్లా వ్యాప్తంగా 63 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రతి కేంద్రానికి ఇద్దరు చొప్పున చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్లను నియమించారు. సీనియర్ లెక్చరర్, పీడీ, లైబ్రేరియనలలో ఇద్దరితో ఉండే సిట్టింగ్ స్క్వాడ్ టీంలు 5, పోలీస్ శాఖ నుంచి ఒక ఏఎసఐ, రెవెన్యూ నుంచి ఒక డిప్యూటీ తహసీల్దార్, సీనియర్ లెక్చరర్‌తో కూడిన ముగ్గురు సభ్యులుంటే ఫ్లైయింగ్‌స్క్వాడ్‌లు మూడు బృందాలను నియమించారు. అదేవిధంగా 900 మందిని ఇన్విజిలేటర్లుగా నియమించారు. అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాల లైవ్ స్ట్రీమింగ్ ఉంటుంది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ ఈ కెమెరాలు పనిచేయనున్నాయి.